# యూ డైస్, అపార్ అప్డేట్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- కేజీబీవీల్లో కావాల్సిన వసతులపై ఆరా

మేకార్తి దినపత్రిక నవంబర్ 14 సిరిసిల్ల ప్రతినిధి

అన్ని విద్యాలయాల్లో యూ డైస్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యూ డైస్, అపార్, రెసిడెన్షియల్ విద్యాలయాలు, కేజీబీవీ లు తదితర అంశాలపై కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలో వివిధ విద్యాలయాలు 628 ఉన్నాయని, అన్ని స్కూళ్లలో యూ డైస్ ప్రక్రియ, అపార్ అప్డేట్ 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. బర్త్ సర్టిఫికెట్ జారీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత ఆర్డీవో, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ ప్రక్రియ వంద శాతం పూర్తి చేస్తే ప్రతి ప్రభుత్వ పథకం అమలు, వసతుల కల్పన, సిబ్బంది నియామకం, నిధుల మంజూరుకు ఎంతో కీలకమని తెలిపారు. స్కూల్స్, కాలేజీల బాధ్యులు ప్రణాళిక ప్రకారం పనిని పూర్తి చేయాలని ఆదేశించారు. ఇటుక బట్టిలు, రైస్ మిల్లులు, క్వారీలు తదితర స్థలాల్లో పనిచేస్తున్న కూలీల పిల్లలకు వర్క్ సైట్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, ఆ పిల్లలకు విద్యను అందించాలని, కావలసిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.



బాల కార్మికులు, బిక్షాటన చేస్తూ పిల్లలు కనిపించకూడదని స్పష్టం చేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? కావాల్సిన వసతుల పై ఆరా తీశారు. పూర్తి స్థాయిలో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని సూచించారు. ప్రతి విద్యాలయంలో సీసీ కెమెరా పెట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, డీటీడబ్ల్యూఓ సంగీత, జీసీడీఓ పద్మజ, మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కేజీబీవీల ఎస్ఓలు, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 57 మందికి జరిమానాలు

- మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త
- సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ

మేకార్తి దినపత్రిక నవంబర్ 14 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్





సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 57 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పట్టణ పోలీసులు శుక్రవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 57 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు మేజిస్ట్రేట్ జయశ్రీ గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు

**1.02 కి ఒక్కొక్కరికి 6000/- రూపాయలు జరిమానా**

**2.12 మందికి ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమాన**

**3. ఒక్కరికి 4000/- రూపాయల జరిమన**

**4.42 మందికి ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా**

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమల్లో జరుగుచున్న జాప్యానికి నిరసనగా జేఏసీ ఆధ్వర్యంలో బీసీల దర్మపోరాట దీక్షలు!

- బీసీ రిజర్వేషన్ల అమల్లో మరింత జాప్యం చేస్తే,బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనలా ఎగసి పడుతుంది!
- రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చితేనే బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లకు రక్షణ లభిస్తుంది!
- కొండ దేవయ్య కన్వీనర్ రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ. అధ్యక్షులు
- రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం
- పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ -ఉత్తర తెలంగాణ తెలంగాణ

మేకర్తి దినపత్రిక నవంబర్ 14 ప్రతినిధి



బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమల్లో జరుగుచున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ,ఈ రోజు వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ముందున రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ అర్.కృష్ణయ్య పిలుపు మేరకు భారతరత్న ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్,మహాత్మా జ్యోతిభా పులే ముందుగా పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించి ,ఉదయం 10.00 గంటల నుండి 2.00 గంటల వరకు బీసీల దర్మపోరాట దీక్షలను చేపట్టారు. దర్మపోరాట దీక్షల్లో పాల్గొన్న బీసీ సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ కొండ దేవయ్య మాట్లాడుతూ,తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు రాజ్యాంగ బద్దంగా,చట్టబద్ధంగా , శాస్త్రీయంగా అమలు చేయాలని,రిజర్వేషన్లు అమలయ్యాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని,పార్టీ పర రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరపాలన్న ఆలోచన విరమించుకోవాలని,కోర్టుల్లో న్యాయపోరాటం ,కేంద్రంలో రాజకీయ పోరాటం చేసి రిజర్వేషన్లను చట్టబద్ధంగా సాధించాలని కొండ దేవయ్య అన్నారు. ఉభయసభల్లో స్థానిక ఎన్నికలకు సంబంధించిన,విద్య, ఉపాధి , ఉద్యోగాలల్లో రిజర్వేషన్లకు చెందిన రెండు బీసీ బిల్లులు బిల్ నెంబర్ 3 మరియు బిల్ నెంబర్ 4 లను మార్చి 27 న అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లులు సుమారు 8 మాసాలు గడుస్తున్నపటికి బిల్లులు ఆమోదించక పెండింగ్లో ఉంచడం చాల బాధాకరమని దేవయ్య అన్నారు. పొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ,డిసెంబర్ 1 న ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో ,రాష్ట్రానికి చెందిన ఇరుపార్టీల జాతీయ ఎంపీలు 16 మంది,ఇతర రాజ్యసభ సభ్యులు ఉభయసభల్లో ప్రశ్నించాలని,ఉభయ సభలను స్తంభింప జే యాలని,అవసరమైతే బీసీ జేఏసీ నేతలతో,అఖిలపక్షంతో ఢిల్లీని దిగ్బంధించైన రిజర్వేషన్లను సాధించాలని నరేందర్ ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల పోరాటం ఏ వర్గానికి, ఏ పార్టీలకు, ఏ మతానికి వ్యతిరేకం కాదని,జనాభా దామాషా ప్రకారం బీసీ హక్కులకై,బీసీల వాటా – కోటా కొరకు,బీసీల ఆత్మ గౌరవం కొరకు చేస్తున్న పోరాటమని,రిజర్వేషన్లు సాధించేంత వరకు తెలంగాణ రాష్ట్ర సాధనలా జయశంకర్ సార్ స్ఫూర్తితో ఉద్యమము కొనసాగిస్తూనే ఉంటామనీ నరేందర్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధనకై నేడు చేపట్టిన బీసీల దర్మపోరాట దీక్షల్లో బీసీ సంఘాల నేతలు, జేఏసి నేతలు అఖిలపక్షం నేతలు తుపుకారి సత్తయ్య, ఇల్లందుల వెంకటేష్,రంగు రామాగౌడ్,నేరెళ్ళ అనిల్ గౌడ్,కూరగాయల మల్లేశం,కూరగాయల కొమురయ్య,మారం కుమార్,కొండ కనుకయ్య,లింగంపల్లి దేవయ్య,నేరెళ్ల నర్సయ్య,వాసం మల్లేష్ యాదవ్,ఉయ్యాల భూమయ్య గౌడ్,నామాల పోచెట్టి,కనపర్తి సుధాకర్,జాప ప్రసంగి, చేను హేలపతి,బుర్ర దశ గౌడ్,ముద్రాకోల నర్సయ్య,గణేష్,నగేష్, లింబాద్రీ,మ్యాణ రాజేష్,శ్రీధర్,కుంభం రవీందర్,కనపర్తి హన్మాన్లు,ఒన్నారపు దేవయ్య,దండ్ల జంపయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన 37 మందికి జరిమానా

- ఎల్లారెడ్డిపేట ఎస్సై కే. రాహుల్ రెడ్డి.

ఎల్లారెడ్డిపేట మండలంలో మద్యం తాగి వాహనాలను నడిపిన 37 మందిని ఈరోజు కోర్టులో హాజరుపరచగా ,సిరిసిల్ల జయశ్రీ మేడం జరిమానా విధించినారు. 1. 29 మంది ద్విచక్ర వాహనదారులకు ఒక్కొక్కరికి 1000/- రూపాయలు, ఇద్దరికీ 1500/- రూపాయలు మరియు ఒకరికి 2000/- జరిమానా2. 05 మంది ఫోర్ వీలర్ వారికి ఒక్కోక్కరికి 5000/రూపాయలు జరిమానా ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపిన మరియు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు.

# ప్రభుత్వ విప్ టీఆర్టీఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా
- టిఆర్టిఎఫ్ 80వసంతాల"అని "విద్యాసదస్సు పోస్టర్ల ఆవిష్కరణ
- టిఆర్టిఎఫ్ 80 వసంతాల రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయండి
- టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్

మేకార్తి దినపత్రిక నవంబర్ 14 సిరిసిల్ల ప్రతినిధి

డిసెంబర్ 21వ తేదీన హైదరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 80వసంతాల అభ్యుదయోత్సవ వేడుకల విద్యాసదస్సు పోస్టర్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) 1944 లో స్వాతంత్ర పూర్వం నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడానికి ఏర్పడిన ఏర్పడిన సంఘమన్నారు. మొదట ఏపీటిఎఫ్ ఏర్పడిన సంఘం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత టిఆర్టిఎఫ్ గా అవతరించిందన్నారు. నాటి నుంచి నేటి వరకు ఉద్యోగ, ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పట్ల ఉద్యమిస్తున్న సంఘం అన్నారు. అనంతరం టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయుల హక్కుల కొరకు విద్యారంగ సమస్యల



పరిష్కారానికి ఉద్యమిస్తూ 80 సంవత్సరాలు గడిచిన సందర్భంగా డిసెంబర్ 21వ తేదీన హైదరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 80వసంతాల అభ్యుదయోత్సవ వేడుకల విద్యాసదస్సుకు ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై తెలంగాణ రాష్ట్రం టీచర్ ఫెడరేషన్ 80 వసంతాలు రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న నారాయణ, రాష్ట్ర బాధ్యులు పోతుగంటి రమేష్, గోలి రాధకిషన్, మామిడాల రమేష్,కొనారావుపేట మండల అధ్యక్షుడు గాజెంగి విష్ణు, తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు బూట్ల శ్రీనివాస్, టి ఆర్ టి ఎఫ్ నాయకులు ఇప్ప కాయల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# నవీన్ యాదవ్ గెలుపును అధికారికంగా ప్రకటించిన ఈసీ... పార్టీలవారీగా ఓట్లు, నోటాకు పడ్డ ఓట్లు ఇవే!

- 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు
- నోటాకు ఓటు వేసిన 924 మంది ఓటర్లు



మేకార్తి దినపత్రిక నవంబర్ 14 ప్రతినిధి

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరోసారి తన ఆధిక్యాన్ని నిరూపించుకుంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.నవీన్ యాదవ్ కు 98,988 ఓట్లు రాగా... బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డికి 17,061 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇండిపెంటెంట్ అభ్యర్థులుగా పోటీ చేసిన వారిలో బేర బాలకిషన్ కు అత్యధికంగా 175 ఓట్లు వచ్చాయి. నోటాకు 924 మంది ఓటు వేశారు.

# అక్రమ నిర్మాణం కొలుస్తారు ఆసిఫాబాద్ ఆర్డిఓ

మేకార్తి దినపత్రిక నవంబర్ 14 ప్రతినిధి

వాంకిడి మండలం పరిధిలోని భూమి అక్రమంగా నిర్మించుకున్న షెడ్లను చట్టపరమైన చేపట్టి తొలగిస్తామని ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేష్ అన్నారు. శుక్రవారం రోజున కార్యాలయంలో మాట్లాడుతూ ఆర్డీవో చెక్పోస్టు రెండు ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. ఆ భూమిలో కొందరు అక్రమ దారులు షెడ్లు నిర్మించుకొని తమకు సమాచారం అందిందాన్ని అన్నారు. వారికి నోటీసులు జారీ చేసి అక్రమాన్ని తొలగిస్తామని ఆర్డిఓ తెలపడం జరిగింది

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు లో నవీన్ యాదవ్ గెలుపు



**మేకార్తి దినపత్రిక నవంబర్ -14**
ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పటాకులు కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ప్రజల విశ్వాసమే ఈ విజయానికి కారణమని ఏళ్ల బాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**మేకార్తి దినపత్రిక నవంబర్ 14 ముస్తాబాద్**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి రాజి రెడ్డి, నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్, కాంపిటీషన్,ఆహ్వాన పత్రిక తయారీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు..

**మేకార్తి దినపత్రిక నవంబర్14 ప్రతినిధి**



సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు..
వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ వంద సీట్లు సాధిస్తుంది..
ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ పాలనకు నిదర్శనం..
వచ్చే 8 ఏళ్లు అధికారంలో ఉంటాం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి

# అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి





**- తల్లి పోషకాహారం తీసుకోవాలి**
**- కుటుంబంలోని అందరూ ఆరోగ్యంగా ఉంటారు**
**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- గంభీరావుపేట లో అంగన్వాడీ కేంద్రం ప్రారంభం**

**మేకార్తి దినపత్రిక నవంబర్ -14 గంభీరావుపేట**
గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. గంభీరావుపేటలో రూ. 14 లక్షల నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. అంగన్వాడిల్లో చదివే విద్యార్థులకు కుట్టించిన యూనిఫాంలను, పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి చిన్నారికి సమీప అంగన్వాడీ కేంద్రాల్లో చదవాలని, కేంద్రాల్లో అందించే కోడి గుడ్లు, బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని వారికి తినిపించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు ఆటల్లో, చదువులో రాణిస్తారని వివరించారు. పిల్లలు బడి బయట ఉండవద్దని, రోజూ అంగన్వాడీ కేంద్రాలకు రావాలని, చేతులు శుభ్రం చేసుకోవాలని, తినాలని, ఆడుకోవాలని సూచించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి, అంగన్వాడిలో మూడు నెలలపాటు పోషకాహారం ఇవ్వాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు మునగ ఆకు, నువ్వులు, ఇతర కూరగాయలు, కోడి గుడ్లు, పాలు ఆహారంలో భాగం చేసుకుంటే మందులు అవసరం ఉండదని స్పష్టం చేశారు. ప్రతి ఇంట్లో మహిళలు పోషకాహారం తీసుకోవాలని, వారు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా బాగుంటుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన గంభీరావుపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిల్వలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రైస్ మిల్లులకు తరలించారో అధికారులతో ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజున గొప్ప మనసు

**- చదువుకున్న అంగన్వాడీ కేంద్రంలో బిర్యానీ విందు!**

**మేకార్తి దినపత్రిక నవంబర్14 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
?పుట్టినరోజు వేడుకలను ఆడంబరంగా కాకుండా, సేవాభావంతో జరుపుకొని ఆదర్శంగా నిలిచారు. చేర్యాల పట్టణానికి చెందిన యువకుడు మొహమ్మద్ షోయబ్. తన పుట్టినరోజు సందర్భంగా, తాను బాల్యంలో చదువుకున్న అంగన్వాడీ కేంద్రాన్ని గుర్తుంచుకొని అక్కడి చిన్నారులకు కడుపునిండా విందు భోజనం ఏర్పాటు చేశారు.
?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మొహమ్మద్ షోయబ్, ఆనాటి తన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం, కేంద్రంలోని చిన్నారులకు స్వయంగా తానే చికెన్ బిర్యానీ మరియు స్వీట్లు వడ్డించి తన సంతోషాన్ని వారితో పంచుకున్నారు. చిన్నారులందరూ రుచికరమైన భోజనంతో పండుగ వాతావరణంలో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం నిర్వాహకులు కృష్ణవేణి మాట్లాడుతూ... "మొహమ్మద్ షోయబ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు . తన పుట్టినరోజున మా చిన్నారులను గుర్తుపెట్టుకుని, వారికి రుచికరమైన విందు అందించడం చాలా ఆనందంగా ఉంది. షోయబ్ కు ఆ భగవంతుని ఆశీస్సులు మరియు ఆ అల్లా దీవెనలు ఎల్లప్పుడూ తనపై, వారి కుటుంబంపై, అలాగే మన అందరిపై ఉండాలని కోరుకుంటున్నాము. మా అంగన్వాడీ కేంద్రం తరపున మొహమ్మద్ షోయబ్ కి, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదములు," అని కృతజ్ఞతలు తెలిపారు. ?చదువుకున్న బడిని మరువకుండా, తన సంతోషాన్ని



పేద పిల్లలతో పంచుకున్న షోయబ్ ఔదార్యాన్ని పలువురు స్థానికులు అభినందించారు

# చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 14 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిచినందున చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ ప్రజాపాలనకి పట్టం కట్టారని రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం



సాధిస్తుందని పేర్కొనడం జరిగింది. చేర్యాల డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి యాదవ్ కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడేపు చంద్రయ్య మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ మాజీ కౌన్సిలర్లు ఆడేపు నరేందర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ చెవిటి లింగం బందెల మహిపాల్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికొండ సదానందం అంబాల రాము గౌడ్ పోతుగంటి ప్రసాద్ చింతల మల్లేశం పచ్చిమడ్ల వెంకటయ్య ఖాత శ్రీనివాస్ గుడాల శ్రీనివాస్ జిల్లా రాజేశం బండి శ్రీనివాస్ అందే నాని తుమ్మలపల్లి సంతోష్ తాడెం రమేష్ నీలం వినయ్ పోతు రాజు ఎండీ నాజర్ ఎండీ ఖలీం పాషా బుట్టి బిక్షపతి బోదాసు నాగేంద్రబాబు బబ్బూరి దినేష్ గుడాల శ్రీనివాస్ అందే నాని తుమ్మలపల్లి సంతోష్ తాడెం రమేష్ నీలం వినయ్ పోతు రాజు ఎండీ నాజర్ ఎండీ ఖలీం పాషా బోదాసు నాగేంద్రబాబు బబ్బూరి దినేష్
తీగుళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**- ఉపాధ్యాయులుగా ఆకట్టుకున్న చిన్నారులు**
**- తిమ్మంపేట పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం**


**మేకార్తి దినపత్రిక నవంబర్14 ప్రతినిధి**
చాచా నెహ్రూ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని బాలల దినోత్సవంను తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులు శంకర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో అందంగా ముస్తాబయి తోటి విద్యార్థులకు బోధనా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు విద్యార్థుల బోధనా నైపుణ్యం ఆకట్టుకుంది. బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్వయం పాలన దినోత్సవం విద్యార్థులను ఉత్తేజపరిచింది. స్వయం పాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. పాఠశాల నిర్వహణ, విద్యా బోధన, నాయకత్వం, తదితర అంశాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన పరిచేందుకు, విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము.



**సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు**
ఇలాంటి కార్యక్రమాలు మా పిల్లలకు స్ఫూర్తినిస్తాయని, వారి భవిష్యత్తు పట్ల ఒక దృక్పథాన్ని ఏర్పరుస్తాయని భావిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లల భాగస్వామ్యం తృప్తినిచ్చింది అన్నారు.

# కవితల పోటీల్లో క్రాంతి కవితకు బహుమానం.

**మేకార్తి దినపత్రిక**
శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అ(పూర్వ) బాల్యం అనే అంశంపై నిర్వహించిన కవితల పోటీల్లో ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పోతుగంటి క్రాంతి రాసిన కవితకు బహుమతి దక్కింది. ఆయన రాసిన కవిత టాప్ టెన్ స్థానంలో చోటు దక్కించుకుంది. ఐఎస్ఓ గుర్తింపు పొంది నాన్ స్టాప్ కార్యక్రమాలతో 36 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీ శ్రీ కళావేదిక సంస్థ క్రాంతి రాసిన కవితను టాప్ టెన్ లో ఎంపిక ఎంపిక చేసి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. క్రాంతి రాసిన కవిత టాప్ 10 లో స్థానం దక్కించుకొని ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల సాహితీ అభిమానులు, కవులు, శుక్రవారం ఆయనను అభినందించారు.



# నిషేధిత, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఎలాంటివి అక్రమ రవాణా జరగడానికి వీలు లేదు..

- జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు, సాయుధ పోలీసులతో నాకాబందీ..
- జిల్లా ప్రజల శాంతి, భద్రతల పరిరక్షణలో భాగంగా నాకాబందీ..
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.

మేకార్తి దినపత్రిక నవంబర్ 14

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండడం వలన,



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నిషేధించబడిన గంజాయి, గుట్కా, అక్రమ మద్యం, ఇతర మాదక ద్రవ్యాలు, పిడిఎస్ రైస్ వంటి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఏవైనా వస్తువుల అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలియజేశారు. ప్రజల శాంతి, భద్రతల రక్షణలో భాగంగా అంతర్ రాష్ట్ర నేరస్తులు, పేలుడు స్వభావం గల మందుగుండు సామగ్రి జిల్లాలోకి అక్రమంగా రాకుండా ప్రతి రోజు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్దిష్ట ప్రాంతాలను ఎంపిక చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే నిన్న తేది: 12.11.2025 రాత్రి 9.00 గంటల నుండి 1.30 గంటల వరకు, చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 65 పై సుమారు 80 మంది పోలీస్ సిబ్బందిని వివిధ బృందాలుగా విభజించి నాకాబందీ కార్యక్రమం చేపట్టి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో మొత్తం 850 వాహనాలను తనిఖీ చేసి, ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా కారులో తరలిస్తున్న మద్యం స్వాధీనం చేయడంతో పాటు, మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందిపై డీడీ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ నాకాబందీ కార్యక్రమం జిల్లా ఎస్పీ గారి పర్యవేక్షణలో అదనపు ఎస్పీ రఘునందన్ రావు, జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, జహీరాబాద్ పట్టణ ఇన్‌స్పెక్టర్ శివలింగం, బొల్లారం ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, సదాశివపేట ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, నారాయణఖేడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సాయుధ విభాగం సిబ్బంది, మరియు వివిధ సబ్‌డివిజన్‌లకు చెందిన ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి విశేష విరాళం

మేకార్తి దినపత్రిక నవంబర్ 14




ప్రాంతీయ భక్తి కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణం కోసం ప్రముఖ వ్యాపారి ముల. మధు గౌడ్ (రుద్ర ఓవర్సీస్) రూ. 1,50,116/- విరాళంగా అందజేశారు. ఈ విరాళం దేవాలయ నిర్మాణంలో అవసరమైన పనులకు మద్దతుగా ఉపయోగపడుతుంది. ఆత్మకూర్ గౌడ సంఘం కమిటీ వారు మధు గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం పేర్కొన్నట్లే, వారి ఉదార సహకారం ఇతర భక్తులకు కూడా స్ఫూర్తిగా ఉంటుంది. భక్తులు, స్థానికులు ఈ మంచి పనిని చూసి ఆనందం వ్యక్తం చేశారు. సంఘం ఆశిస్తున్నది, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ విధమైన సేవా కార్యక్రమాలలో భాగం కావాలన్నది.

# కాళోజీకి ఘన నివాళి

- వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



తెలంగాణ ప్రముఖ కవి కాళోజీ నారాయణ రావు వర్ధంతి సందర్భంగా హనుమకొండ బాలసముద్రం కాళోజీ కళాక్షేత్రంలోని వారి కాంస్య విగ్రహానికి మరియు నక్కలగుట్ట జంక్షన్ లోని కాళోజీ నారాయణ రావు విగ్రహాలకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఇ. వి. శ్రీనివాస్ రావు గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వాచ్‌మెన్ శేఖర్ విధుల నుంచి తొలగింపు

సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ హాస్టల్ ఘటనపై కలెక్టర్ ఆదేశాలు

మేకార్తి దినపత్రిక నవంబర్ 14




ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఇస్మాయిల్ ఖాన్ పేట్ ఎస్సీ/ఎస్టీ బాలుర హాస్టల్‌లో చోటుచేసుకున్న ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు. సంఘటనపై పూర్తి నివేదికను కోరుతూ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ ను తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ అందించిన వివరాల ప్రకారం, నవంబర్ 12 రాత్రి హాస్టల్ వాచ్‌మెన్ శేఖర్ మద్యం సేవించి, వండిన అన్నం గిన్నెలో కాళ్లు పెట్టిన ఘటన చోటుచేసుకుంది.
సంగారెడ్డి పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ పి .జానకి దేవి ఇచ్చిన రిపోర్టు ప్రకారం ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘటనకు బాధ్యుడైన వాచ్‌మెన్ శేఖర్‌ను విధుల నుండి తక్షణమే తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే కాంట్రాక్టర్‌కు హెచ్చరిక జారీచేశారు.

# సంచార పశు వైద్య అంబులెన్స్ సిబ్బందికి వేతనాలు రాక ఇబ్బందులు పట్టించుకోని అధికారులు

మేకార్తి దినపత్రిక నవంబర్ 14




సంగారెడ్డి జిల్లా పరిధిలోని పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో సంచార పశు వైద్య అంబులెన్స్(1962) వాహన సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని సిబ్బంది తెలిపారు. 2017 లో అప్పటి ప్రభుత్వం పశువులకు సరైన చికిత్స అందడం లేదనే లక్ష్యంతో (1962 )నెంబర్ ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసి పశువులకు ఏవైనా ఇబ్బందులు కలిగినచో నెంబర్ కు ఫోన్ చేసి ఉన్న వెంటనే ఆ ప్రాంతానికి సిబ్బంది పశు చికిత్స వాహనం వెళ్లి చికిత్సలు అందిస్తుందని అన్నారు. పశువులకు ఇబ్బంది కలగకుండా సిబ్బంది ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పశువులకు ఏవైనా జబ్బులు కలిగినచో ఫోన్ చేయగానే వెంటనే వెళ్లి చికిత్స చేస్తున్నామని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

# కరెంటు లోవోల్టేజి సమస్యను పరిష్కరించండి

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



పెబ్బేరు మండలంలో కంచిరావుపల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫారం లేక లోవోల్టేజ్ సమస్యతోటీవీలు,ఫ్యాన్లు,ఎలక్ట్రికల్ సామాన్లు కాలిపోతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల బాల గౌడ్ గురువారం రోజు పెబ్బేరు విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం అందజేశారు.గ్రామంలో జమ్ములమ్మ గుడి దగ్గర,ఊర బావి దగ్గర,బీరప్ప గుడి దగ్గర,100 కేవీస్ ట్రాన్స్ఫారాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరుతూ,జమ్ములమ్మ గుడి దగ్గర ఉన్న ఇండస్ట్రియల్ కనెక్షన్ ను గ్రామానికి సరిపడా చేసే విధంగా చూడాలని ఏఈని కోరినారు. కరెంటు లోవోల్టేజ్ సమస్యను ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి దృష్టికి తీసుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు.ఎమ్మెల్యే దగ్గర నుండి 100 కేవీస్ ట్రాన్స్ఫర్లు మంజూరు కి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# వ్యవసాయ కళాశాల విద్యార్థులు సేంద్రియ వ్యవసాయంపై కార్యక్రమం

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



డిటిఎస్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఝరాసంఘం మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో రూరల్ అగ్రికల్చర్ ప్రోగ్రాం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతులు మమేకమై పంటలు ఎలా పెంచాలో సాంకేతిక పద్ధతులు నేల పరిరక్షణ విత్తనాల ఎంపిక నీటి వినియోగ సమర్థతపై అవగాహన కల్పించడం జరిగింది. కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు సాగు నీరు వాతావరణం ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయని నాణ్యమైన విత్తనాలను ఆరోగ్యకరమైన పంటలను ఇస్తాయని ఎరువులు అధికంగా వాడకుండా సేంద్రియ ఎరువులపై ఆధారపడడంతో పంట అధిక దిగుబడును రావడానికి అవకాశం ఉంటుందని కృషి జ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తను సూచించడం జరిగింది. సేంద్రియ ఎరువుల వాడకం జీవామృతం.ఎరువుల తయారీ విధానం వంటి అంశాలపై శాస్త్రవేత్తలు వివర్నాత్మకంగా సూచించారు.

# న్యాయవాది అని తెలిసి కూడా న్యాయవాదిపై పోలీసులు దాడి

మేకార్తి దినపత్రిక నవంబర్ 14




నిర్మల్ పోలీసులునిర్మల్ న్యాయవాది అయిన పుట్ట అనిల్ కుమార్ పై అకారణంగా ఆవేశంతో నిర్మల్ టౌన్ పోలీసు తాను పోలీసులు అనే విషయాన్ని కూడా మరిచి ఎదుటి వ్యక్తి ఒక న్యాయవాది అనే విషయాన్ని కూడా తాను మరిచి కోర్టు ప్రాంగణంలోనే దాడి చేయడమే కాకుండా న్యాయవాది కారును సైతం బద్దలు కొట్టడం, కారులో ఉన్న సీట్లను సైతం చింపేయడం ఓ ఉన్మాదిగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ ఈరోజు ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి దాడి చేసినటువంటి కానిస్టేబుల్ పై ఈ సంఘటనకు సంబంధించిన పై అధికారులపై వెంటనే కేసులు నమోదు చేయాలని, ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయడమైనది.

# న్యాయవాదిపై పోలీసుల దాడులు నిరసనగా తెలంగాణ ఫెడరేషన్ పిలుపుమేరకు దమ్మపేట భార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరణ

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన నిర్మల్ లో న్యాయవాదిపై జరిగిన పోలీస్ దాడులకు నిరసనగా, తెలంగాణ ఫెడరేషన్ పిలుపుమేరకు దమ్మపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరణ కారకులైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియు స్టేషన్ బెయిలు రద్దు చేయాలని దమ్మపేట బార అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానించి విధులు బహిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్ బాబు జనరల్ సెక్రెటరీ గొంది మురళీమోహన్, మరియు సీనియర్ న్యాయవాదులు ముప్పిడి శ్యామ్ సుధాకర్, లక్కినేని నరేంద్రబాబు జెవి నరేందర్ తామ బాలరాజు, షేక్ దర్గావలి గుల్ల భవాని కృష్ణ యాదవ్ నల్లపు ఉదయ్ కుమార్ తీర్ణతి సంజయ్ తదితర న్యాయవాదులు పాల్గొని దమ్మపేట బార్ అసోసియేషన్ విధులు బహిష్కరించడం జరిగింది

# సాంప్రదాయబద్ధంగా సన్యాస కార్యక్రమం

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



నందిపేట మండలంలో శ్రీ కేదారేశ్వర ఆశ్రమంలో గత మూడు రోజులుగా కేదారేశ్వర ఆశ్రమంలో శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజక బాలయోగి శ్రీరాములు మహారాజు సన్యాస దీక్ష కార్యక్రమంలో భాగంగా ఈరోజు మూడవరోజు ఉదయం గోదావరి నది స్నానమాచరించి జగద్గురు శ్రీశ్రీశ్రీ హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి చేతుల మీదుగా కాషాయ వస్త్రాలను స్వీకరించి సన్యాస దీక్షను తీసుకోవడం జరిగింది.గత మూడు రోజులుగా ఆశ్రమంలో సాంప్రదాయ బద్ధంగా సన్యాస దీక్ష కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.

# భారతీయుల్లో దేశభక్తి, స్ఫూర్తిని కలిగించే గేయం"వందేమాతరం "

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగానే బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాలాపన కోసం ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో వందేమాతరం గేయాలపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875 న బంకించంద్ర సెటర్జీ రచించారన్నారు. ప్రధానంగా ఈ గీతం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని, స్ఫూర్తి , దేశభక్తి నీ రగిల్చిందన్నారు . అలాంటి గొప్పనైన వందేమాతరం దేశ జాతీయ గేయం అయిందన్నారు.

# ఎలక్ట్రిసిటీ యూనియన్ నేతలకు ఘన సన్మానం

జిల్లా అధ్యక్షుడిగా తంగెడ మహేందర్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎండి ఫారుక్

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా తంగెడ మహేందర్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎండి ఫారుక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టౌన్-8 సెక్షన్ సిబ్బంది వారిని ఘనంగా సన్మానించి అభినందించారు.కార్యక్రమంలో ఏఈ ఫసి అహ్మద్, సబ్ ఇంజనీర్ మానస, లైన్మెన్ ఆసిరి ప్రకాశ్, మద్దెల రవీందర్, ఎం.జితేందర్, వి.రాజు, ఏఎల్ఎంలు అనిల్, రమేష్, సిహెచ్.హరికృష్ణ, శ్రీకాంత్, హరికుమార్, ఈఆర్పి చారి, అన్మాన్ కే.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# RG 2 ఏరియా OCP 3 సి హెచ్ పి యందు బొగ్గు క్వాలిటీ వారోత్సవాల నిర్వహణ

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



ఈ మేరకు రామగుండం OCP త్రీ సి హెచ్ పి నందు నాణ్యత వారోత్సవాల సందర్భంగా సిహెచ్పి SE ఏవి శ్రీనివాస్. క్వాలిటీ మేనేజర్ సుభాష్ జెండా ఆవిష్కరణ చేసి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు నాణ్యమైన బొగ్గును వినియోదారులకు సరఫరా చేయాలని కింది స్థాయి ఉద్యోగి నుంచి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరూ క్వాలిటీ బొగ్గుని వినియోగదారులకు సరఫరా చేయాలని కోరారు బొగ్గులో షెల్ బండ ఐరన్ తదితర వస్తువులను తొలగించాలని కోల్ బెంచిలను శుభ్రం చేసే క్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఎస్పి అధికారులు ప్రదీప్ చరణ్ ఫిట్ సెక్రటరీ సేగ్గం శంకర్ క్వాలిటీ కెమిస్ట్ లు రమణాచారి వెంకటేశ్వర్లు చెల్పూరి సతీష్ . అల్లి రమేష్ ప్రణయ్ భాస్కర్ ఎస్ వెంకన్న జై శ్రీనివాస్ ఏ కోటీశ్వరులు ఎస్ రాజ్ కుమార్ ఆర్ తిరుపతి జి రాజశేఖర్ వెంకటస్వామి విజయ్ రాజేశ్వరరావు అధిక సంఖ్యలో సీఎస్పీ ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు

# నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సుడిగాలి పర్యటన

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



1)గండుగులపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి, యువభారత్ శక్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, "చదువు వల్లనే నేను ఎమ్మెల్యే అయ్యాను అని చెప్పారు చదువుతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చుఅని చెప్పారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. 2)గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో దమ్మపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు ?11,24,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. "ప్రజల బాధలో నేను కూడా భాగమే, ప్రజలకు సహాయం అందించడం నా బాధ్యత," అని చెబుతూ, పేద కుటుంబాలకు ఉపశమనం అందించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. 3)అన్నపురెడ్డిపల్లి మండలం కట్టుగూడెం,నరసాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, రైతులతో పంట పరిస్థితుల గురించి చర్చించారు. "రైతు చెమట చుక్క విలువైనది, పంట కొనుగోలు త్వరితగతిన జరగాలి, ఎక్కడా ఆలస్యం ఉండకూడదు,"

# రాష్ట్రంలోని అధిక నిధులు జగిత్యాలకు మంజూరు అయ్యాయి : ఎమ్మెల్యే సంజయ్ కుమార్

మేకార్తి దినపత్రిక నవంబర్ 14

రాష్ట్రంలోనే అధిక నిధులు జగిత్యాల నియోజకవర్గం కు మంజూరు అయినాయని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు గురువారం జగిత్యాల పట్టణం 15వ వార్డు శంకులపల్లి లో మెప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణా పనులకు భూమి పూజ చేశారు అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రం మద్దతు ధర



2300 ప్రకటించిన ఎఫ్ సి ఐ నిబంధన వల్ల రాష్ట్రం ధాన్యం సేకరణ తో రాష్ట్ర ప్రభుత్వానికి మూడు వేల కోట్ల నష్టం వస్తుందని ఈ నష్టం కేంద్ర ప్రభుత్వం భరించాలని తెలుపుతూ రైతులు పండించిన వరి ధాన్యం ఆరబెట్టి కొనుగోలు సెంటర్లో అమ్మడం ద్వారా ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చునని రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మ వద్దని దళారులను నమ్మి మోసపోవద్దు అని తెలియజేశారు రైతులు నూతన సాంకేతికతను ఉపయోగించి దేశంలో రాష్ట్రంలో రిమాండ్ ఉన్న ఉత్పత్తులను పండించాలని అప్పుడే రైతులకు లాభాలు బాగుంటాయని తెలిపారు కండ్ల పెల్లి చెరువు పునరుద్ధరణకు 27 లక్షలు మంజూరు చేశామని అధికారుల నిర్లక్ష్యంతో నాసిరకం పనులు జరిగాయని తెలుపుతూ లింగంపేట్ గోవిందు పల్లి లో మెప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయాలని తన దృష్టికి వచ్చిందని కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని ప్లాట్లు పెట్టేటప్పుడే యజమానులు ఆలోచన చేయాలని తెలుపుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మెప్మా కు ఆదాయం రావడం అభినందనీయమని మహిళా సంఘాలు స్టీల్ బ్యాంక్ ఏర్పాటుతో శుభ కార్యక్రమాలకు ఇవ్వడం వల్ల ఆదాయం పొందే అవకాశం ఉందని ఆదాయ మార్గాల సృష్టించుకోవాలని పేర్కొన్నారు

# అక్కంపేట పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

## సామాజిక సేవలో ముందుండే సిరిమళ్ళ హరినాథ్ మానవతా మనిషి

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



సామాజిక సేవా భావంతో అక్కంపేట గ్రామానికి గర్వకారణంగా నిలిచిన స్థానిక దాత సిరిమళ్ళ హరినాథ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. సుమారు ?30 వేల రూపాయల ఖర్చుతో అక్కంపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 70 మంది విద్యార్థులు క్రీడా దుస్తులు అందుకున్నారు. హరినాథ్ మాట్లాడుతూ, గ్రామంలోని పిల్లలు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని, అందుకు అవసరమైన సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో క్రీడల ప్రాధాన్యం ఎంతోముఖ్యమని ఆయన వివరించారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కోసం తాను చేయగల సహకారాన్ని కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల తరఫున హరినాథ్ కి సన్మానం చేసి, ఆయన సేవాభావాన్ని అభినందించారు. హెడ్‌మాస్టర్ ఎడ్ల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, "హరినాథ్ ఎల్లప్పుడూ పాఠశాల పిల్లల మేలు కోసం ముందుంటారు. గ్రామంలో ఇలాంటి దాతలు ఉండటం అదృష్టం" అన్నారు.

# ఇరుకు రోడ్డు మూలమలుపు రాత్రి అయితే మందుబాబుల పార్కింగ్ తో రోడ్ల పైన తప్పని తిప్పలు

## వైన్ షాపు ఇక్కడ నుండి ఎత్తివేయాలని నిరసన రోడ్డు వెడల్పు కోసం మున్సిపల్ కమిషనర్ కు మెమొరండం

మేకార్తి దినపత్రిక నవంబర్ 14

స్థానిక హనుమాన్ నగర్ వాటర్ ట్యాంక్ చౌరస్తా 8వ కాలనీ వద్ద గల హనుమాన్ గుడికి వెళ్లే దారిలో గల వైన్ షాపు వల్ల ఇరుకు రోడ్డు మూలమలుపు ఉదయం సాయంత్రం ఈ దారిలో చాలామంది బడులకు బడులకు వెళ్లేవారు కాకుండా దగ్గరలో వాటర్ ప్లాంట్ లు ఉండడం వల్ల సెంటర్ పాయింట్ అవడం వల్ల జనాలందరూ ఈ రోడ్డు గుండానే వెళ్లడానికి ప్రయత్నం చేస్తారు. ఇప్పుడు వైన్ షాప్ ముందు పట్టా భూమి యజమాని ఇల్లు



కట్టే ప్రయత్నంలో పునాది తీయడం వల్ల రోడ్డుకు ఆనుకొని వైన్ షాపు ఉండడంవల్ల రోడ్డు ఇంకా చాలా ఇరుకుగా అయిపోయింది. సాయంత్రం సమయంలో వైన్ షాపు వచ్చే వాహనాల పార్కింగ్ మొత్తం రోడ్డుపైనే ఆక్రమించి మనుషులు కూడా వెళ్లకుండా తయారవడం ఇదే కాకుండా ఇంకా వైన్ షాప్ లో జరిగే గొడవలు రోడ్డు మీదకు వచ్చి తన్నుకోవడం వల్ల వీటన్నిటి వల్ల ప్రతిరోజూ ఇటుగా వెళ్లే మహిళలు పిల్లలు వృద్ధులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

# గీసుగొండలో దొంగతనాల నివారణకు ప్రజల సహకారం అవసరం

## - పోలీసు విజ్ఞప్తి

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



ఇటీవలి కాలంలో గీసుగొండ మండలంలోని కొన్ని గ్రామాలలో దొంగతనాలు చోటుచేసుకోవడంతో, స్థానిక పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. గీసుగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ %-% "ప్రజల సహకారమే నేరాల నివారణకు ప్రధాన బలం" అని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో ఇళ్ల తలుపులు, కిటికీలను బిగించి మూసి ఉంచాలని, ఇంటి ముందు, వెనుక లైట్లు వెలిగించి ఉంచాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు గమనించిన వెంటనే గీసుగొండ పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బంగారు నగలు, నగదు వంటి విలువైన వస్తువులను ఇంట్లో కాకుండా సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచాలని, ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలను ముందుగానే అరికట్టవచ్చని ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ తెలిపారు. అలాగే గ్రామాల యువత అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. "మీ భద్రత %-% మా బాధ్యత" అంటూ గీసుగొండ పోలీసులు ప్రజల సేవలో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

# పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



ఝరాసంగం మండలంలోని ఈ దూలపల్లి గ్రామంలో పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు అందరూ హాజరయ్యారు. మండల విద్యాధికారిచేతుల మీదుగా ఉపాధ్యాయులందరికీ ఘనంగా సన్మానించడం జరిగింది. ముఖ్య అతిథిగా పిఆర్టియు అధ్యక్షుడు ప్రభువు కాంప్లెక్స్ హెచ్ఎంలు,సిఆర్పిలు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సుడిగాలి పర్యటన

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



1)గండుగులపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి, యువభారత్ శక్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, "చదువు వల్లనే నేను ఎమ్మెల్యే అయ్యాను అని చెప్పారు చదువుతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చుఅని చెప్పారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. 2)గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో దమ్మపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు ?11,24,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. "ప్రజల బాధలో నేను కూడా భాగమే, ప్రజలకు సహాయం అందించడం నా బాధ్యత," అని చెబుతూ, పేద కుటుంబాలకు ఉపశమనం అందించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. 3)అన్నపురెడ్డిపల్లి మండలం కట్టుగూడెం,నరసాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, రైతులతో పంట పరిస్థితుల గురించి చర్చించారు. "రైతు చెమట చుక్క విలువైనది, పంట కొనుగోలు త్వరితగతిన జరగాలి, ఎక్కడా ఆలస్యం ఉండకూడదు," అని అధికారులకు సూచిస్తూ, రైతు సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 4)వినాయకపురం,వేదంతపురం గ్రామాలలో కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించారు. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ గృహం కట్టించడమే మన కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని చెబుతూ, పేదల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు

# సదశివాపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్. .

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి, చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు...ప్రతి రైతు చెమటతో పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు...అకాల వర్షాలతో ఇబ్బంది పడుతున్న రైతులు, ఇంకా ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల్లో తగినంత గనులు, బరువులు, గోడౌన్ సౌకర్యాలు, తూకం పరికరాలు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు... ధాన్యం కొలత, రవాణా, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలో పారదర్శకత తప్పనిసరిగా పాటించాలని, రైతులను ఎక్కడా ఇబ్బంది పెట్టకూడదని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు. ధాన్యం చెల్లింపులు ఆలస్యం కాకుండా బ్యాంకులతో సమన్వయం చేయాలని సూచించారు...తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ దలారి వ్యవస్థ లేకుండా చేసి, ధాన్యం ఉత్పత్తులో దేశానికి ఆదర్శనంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. ..ఆలస్యం కాకుండా వెంటనే రైతుల ఖాతాలోజమ చేసిన వ్యక్తి కెసిఆర్ అని గుర్తు చేశారు ...

# మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు పాల్వంచకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కల్లూరు మండలం పరిధి నారాయణపురం గ్రామంలోని పొంగులేటి స్వగృహంలో ఆయనను కలసి ఇందిరమ్మ గృహాల నిర్మాణాలపై,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, వై. వెంకటేశ్వరరావు,ఉండేటి శాంతి వర్ధన్,సామా వెంకటరెడ్డి,డిష్ నాగేశ్వరరావు,అజ్మీర జగదీష్, బావ్ సింగ్,చిట్యాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సౌదా కంపెనీ హెచ్ఆర్ కు వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు

## వీకే -7 ఓసీ ఆఫ్ లోడింగ్ జేఏసీ పాత వారి ఉద్యోగాల అవకాశాలపై వినతి పత్రం.

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



చుంచుపల్లి :వి కె ఓ సీ ప్రాజెక్ట్ ఓబి కంపెనీ సౌధ పాత కార్మికుల ఉద్యోగ నియామకాల విషయంలో అవలంబిస్తున్న తీరుపై గురువారం సౌధ కంపెనీ హెచ్ఆర్ వాసుదేవ్ కి జేఏసీ కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం అందజేసారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాలు నుంచి ఓబీలలో పనిచేస్తున్న పాత కార్మికులను కొత్తగా టెండర్ పొందినటువంటి సౌదా కంపెనీ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా పాతవారిని పక్కన పెట్టి కొత్తవారిని ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది. ఈ విషయమై కార్మికులందరికీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కార్మికుడికి అన్యాయం జరగకుండా అన్ని కార్మిక సంఘాల నాయకులు కలిసి కంపెనీ వారికి భవిష్యత్తులో ఏ ఒక్క కార్మికుడికి అన్యాయం జరిగిన ఉద్యోగానికి తీసుకోకుండా మొండి వైఖరి ప్రదర్శిస్తున్న యాజమాన్యం నిరంకుశ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలన్నీ కూడా పోరాటానికి సిద్ధమవుతాయని తెలియజేస్తూ దానికి పూర్తి బాధ్యత యాజమాన్యం వహించాలని తెలియజేస్తూ యాజమాన్యానికి వివరించడం వివరించినట్లు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సామాను సిఫ్టింగ్ ను అడ్డుకున్న పెద్ద లింగాపూర్ గ్రామ ప్రజలు

మేకార్తి దినపత్రిక నవంబర్ 14

ఈ రోజు ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొంతమంది అందులో ఉన్న సామాన్లను తరలిస్తుండగా అది చూసిన గ్రామ ప్రజలు మాజీ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెల్లు తుండగా మాజీ సర్పంచ్ శ్రీ గొడిశెల జితేందర్ గౌడ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీ గన్నేర%శీ% నరసయ్య, లు అక్కడికి చేరుకొని పై అధికారులతో మాట్లాడి అట్టి సామాగ్రిని కమిటీ




సభ్యులు మరల ఆసుపత్రిలోకి తీసుకువెళ్లరూ, ఆస్పత్రి సిబ్బంది అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి లేక చాలా ఇబ్బంది అవుతుందని అప్పటి బి ఆర్ ఎస్ మానకొండూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్, దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి పెద్దలింగాపురంలో ఒక కోటి 56 లక్ష రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి కొరకు రసమయి బాలకిషన్ నిధులు మంజూరు చేసి అధికారులతో మాట్లాడి అతి త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయగా అట్టి కాంట్రాక్టర్ సంవత్సర కాలం లోపలనే పూర్తి చేసినారు.. దురదృష్టవశాత్తు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాలేకపోయింది. ఇప్పుడున్న మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించి వెళ్ళినారు...అనంతరం అట్టి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆస్పత్రి సిబ్బంది లేక గ్రామ ప్రజలు నానా తిప్పలు పడుతుండగా పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా ఎవరు కూడా స్పందించలేరు..

# మురికి నీరు నిల్వ

## సతమతమవుతున్న కాలనీ వాసులు

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



ఝురాసంఘం మండలం కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా రోడ్డు పక్కన మురికి కుంటలో నీరు నిలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నాను నిత్యం రహదారి పొడవున రద్దిగా ఉండే ప్రదేశం మురికి నీరు నిల్వ కావడంతో దోమలు ఈగలు వలన ప్రజల ఆనారోగ్యం సమస్యలకు గురవుతున్నారు మరియు అలాగే నిత్యం ప్రజలు హాస్పిటల్ కి వచ్చే రోగులు మాడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఇక్కడే నిల్చుని బస్సు గురించి ఎదురు చూస్తూ ఉంటారు. ఈ మురికి కుంట ద్వారా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి అధికారులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# వరంగల్ బస్టాండ్‌పై బీజేపీ వినూత్న నిరసన

**– బోట్లతో వ్యంగ్య ప్రదర్శన స్థానిక మంత్రిపై విమర్శలు**

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బస్టాండ్ పరిస్థితిని వ్యంగ్యంగా చూపిస్తూ, బీజేపీ నాయకులు గురువారం ప్రత్యేక నిరసన చేపట్టారు. బస్టాండ్‌లో నిల్వ నీటితో ఏర్పడిన పరిస్థితిని వ్యంగ్యంగా చూపిస్తూ "బస్సులు కాకుండా బోట్లే తిరుగుతున్నాయి" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, "వరంగల్ బస్టాండ్ పరిస్థితిని చూసి ప్రజలు బాధపడుతున్నారు. స్థానిక మంత్రిగా కొండా సురేఖ తూర్పు నియోజకవర్గ ప్రజల కోసం ఏమి చేశారు? బస్టాండ్‌ను పట్టించుకోకపోవడంతో అది వరంగల్‌లోనే పెద్ద స్విమ్మింగ్ పూల్‌గా మారింది," అని విమర్శించారు. నిరసనలో భాగంగా బీజేపీ నేతలు స్విమ్మింగ్ బోట్స్‌ను తెప్పించి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక మంత్రి కొండా సురేఖ, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు వ్యంగ్యాత్మకంగా "ఉచిత బోటింగ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, మాజీ ఎమ్మెల్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, వన్నాల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జలగం రంజిత్ రావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జిల్లా, మండల పదాధికారులు, వివిధ మోర్చా అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# తాంగ్ తా రాష్ట్రస్థాయికి డిస్నీల్యాండ్ విద్యార్థులు

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



మహబూబాబాద్‌లో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి తాంగ్ తా (థాంగ్ తా) పోటీల్లో డిస్నీల్యాండ్ స్కూల్ విద్యార్థులు ఐదుగురు అద్భుత ప్రతిభ కనబరిచారు. వీరంతా ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

**ఎంపికైనవారు:**

కోరె ప్రమోద్ సాయి (10వ తరగతి)
కడారి కార్తికేయ (10వ తరగతి) దద్దు అభిరామ్ (8వ తరగతి)
ఎల్. విష్ణు (8వ తరగతి) కసగాని జై గౌడ్ (7వ తరగతి) ఈ విజయం పట్ల స్కూల్ యాజమాన్యం సభ్యులు (దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, శోభారాణి, రాకేష్ భాను, దినేష్ చందర్) హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను, కోచ్ వెంకటేష్‌ను యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

# ఈనెల 23న పాలమూరులో "బీసీల రణభేరి" బహిరంగ సభ

**– రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా రణభేరి మోగిస్తాం**
**– బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగం లోని తొమ్మిదవ షెడ్యూలులో చేర్చాలనే డిమాండుతో...బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 23న పాలమూరు జిల్లా కేంద్రంలో బీసీల రణభేరి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ వెల్లడించారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య,ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బిల్లును వచ్చే శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టి రాజ్యాంగ రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చట్టసభల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలన్నారు.బీసీ ప్రధానిగా ఉండి బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. నామినేటెడ్ పదవులను జనాభా ప్రాతిపదికన బీసీలకు కేటాయించాలని,పాలమూరు జిల్లాకు పండుగ సాయన్న పేరును పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం, బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.వేలాది మందితో రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా రణభేరి మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు

# నీలాద్రిశ్వర స్వామి వారిని దర్శించుకున్న చాగంటి దంపతులు

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



పెనుబల్లి మండలం నీలాద్రి లో గల నీలాద్రీశ్వర స్వామి వారిని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు సతీ సమేతంగా దర్శించుకొని అభిషేకం చేసుకొన్నారు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీమతి యన్ రాజనీ కుమారి మరియు చైర్మన్ చీకటి నరసింహ రావు కమిటీ సభ్యులు మిట్టపల్లి నరేంద్ర గంగిశెట్టి జగదీష్ కుమార్ మాణికల ప్రసాద్ మామిళ్ళ సత్యనారాయణ మరియు ఆలయ అర్చకులు సిబ్బంది వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి తదుపరి శేష వస్త్రములను బహుకరించారు స్వామి వారి తీర్ధ ప్రసాదములు స్వీకరించారు ఈ కార్యక్రమం లో అభిమానులు భక్తులు పాల్గొన్నారు

# ఓ న్యాయమా నువ్వెక్కడ అధికార పార్టీ కంచికచర్ల పోలీసుల కౌగిళ్లలో బందీ అయిన న్యాయం

**– బీసీ ఆడబిడ్డ గుండెల మీద తన్నుతున్న మహాకూటమి నేతలు**
**– భర్త చనిపోతే న్యాయం కోసం సంవత్సరం పాటు కంచికచర్ల పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న బాధితురాలు**

మేకార్తి దినపత్రిక నవంబర్ 14

ఓ న్యాయమా నువ్వెక్కడ అధికార పార్టీ కంచికచర్ల పోలీసుల కౌగిళ్ళలో బందీ అయిన న్యాయం బీసీ ఆడబిడ్డ గుండెల మీద తన్నుతున్న మహాకూటమి నేతలు భర్త చనిపోతే న్యాయం కోసం సంవత్సరం పాటు కంచికచర్ల పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న బాధితురాలు నష్టపరిహారం ఇప్పిస్తానని నమ్మబలికి తడిగుడ్డతో చాకలి కులపు ఆడబిడ్డ గొంతు కోసిన అధికార పార్టీ నాయకులు తమ కాళ్లు మొక్కితే గాని నష్టపరిహారం ఇప్పిస్తామంటున్న గ్రామ అధికార పార్టీ నాయకులు బాధితురాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చి రోజులు గడుస్తున్నప్పటికీ ఎందుకని ఇంకా ఫైర్ అవ్వలేదు నారా భువనేశ్వరి ఒక్కతే ఈ రాష్ట్రపు ఆడబిడ్డ మరి బీసీ కులాల ఆడబిడ్డల పరిస్థితి ఏంటి తనకు అన్యాయం జరిగిందని తండ్రిని కోల్పోయి తన బిడ్డలు అనాధలు అయ్యారని కుటుంబం మొత్తం రోడ్డున పడిందని ఇప్పిస్తానన్న నష్టపరిహారం ఇప్పించకపోగా రేపు రేపు అంటూ నానుస్తూ మానసికంగా ఆర్థికంగా తమను వేధిస్తున్నారని బాధితురాలు స్థానిక కంచికచర్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా పత్రికా ప్రకటన విడుదల చేశారు తనకు జరుగుతున్న అన్యాయం సమాజానికి తెలియాలైన ఉద్దేశంతో పత్రికా ప్రకటన విడుదల చేశానని ఆమె తెలిపారు ఆమె మాట్లాడుతూ ముస్నలూరు గ్రామానికి చెందిన తన భర్త ఆయన తీరందాసు రామకృష్ణ గని ఆత్కూరు గ్రామంలో చలపాటి అన్వేష్ నిర్వహిస్తున్నటువంటి వాటర్ ప్లాంట్ నందు రోజువారి కూలీగా పనిచేస్తున్నాడని పనిలో భాగంగా గడిచిన సంవత్సరం అనగా 2024 సెప్టెంబర్ 16వ తారీఖున మొగులూరు గ్రామంలో వడ్లకొండ శ్రీనివాసరావు




ఇంటి నందు వాటర్ పోస్తుండగా విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు ఈ సంఘటనను గమనించిన స్థానిక నాయకులు మండల అధికార పార్టీ నాయకులు తమకు జరిగిన నష్టాన్ని గుర్తించి సంబంధిత వ్యక్తుల నుండి మరియు ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు

# పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం

మేకార్తి దినపత్రిక నవంబర్ 14



ఝురాసంగం మండలంలోని ఈ దూలపల్లి గ్రామంలో పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు అందరూ హాజరయ్యారు. మండల విద్యాధికారిచేతుల మీదుగా ఉపాధ్యాయులందరికీ ఘనంగా సన్మానించడం జరిగింది.ముఖ్య అతిథిగా పిఆర్టియు అధ్యక్షుడు ప్రభువు కాంప్లెక్స్ హెచ్ఎంలు,సిఆర్పిలు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల డిల్లీ పేలుళ్లలో మరణించిన వారికి సంతాపంగా కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించిన భారతీయ జనతా పార్టీ నాయకులు

మేకార్తి దినపత్రిక నవంబర్ 14




ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో తేదీ 10/11/2025 ఢిల్లీ పేలుళ్ల మృతులకు సంతాపం తెలియజేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఉగ్రవాదం మరియు ఉగ్రవాదుల గురించి మాట్లాడుతూ నిరక్షరాస్యులు వివక్ష గురైన వాళ్ళు పేదవాళ్లు ఉగ్రవాదం వైపు వెళ్లి అడవుల్లో నుండి పక్క దేశాల నుండి దాడులు చేస్తున్నారని అనే అపోహ ఉండేదని అన్నారు. ఆ పరిస్థితిని తారుమారు చేస్తూ చదువుకున్న ప్రొఫెసర్లు డాక్టర్లు నేడు ఉగ్రవాద కార్యకలాపాలకు స్థావరాలుగా ఏర్పడ్డారు. అనేక వృత్తులలో దేశంలో స్థిరపడ్డ విద్యావంతులే నేడు ఉగ్రవాద విధ్వంస కార్యకలాపాలకు కోరుకుంటున్నారు. యూట్యూబర్లు మోటివేషనల్ స్పీకర్లు కూడా ఇదే ఇదే ధోరణిలో ఉన్నారని అన్నారు. ఉగ్రవాద కార్యకలాపాలు చేసిన వారు ఉగ్రవాదులు , అదేవిధంగా ప్రత్యక్షంగా పరోక్షంగా వారికి మద్దతు తెలిపిన వారు కూడా ఉగ్రవాదులు, అలాగే ఉగ్రవాదులను సమర్థిస్తూ మాట్లాడిన వారు కూడా ఉగ్రవాదులేనని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉగ్రవాదుల యొక్క చాప కింద నీటి లాంటి ధోరణి భారత సమాజం గమనిస్తూనే ఉంది అని ఈ సందర్భంగా తెలియజేశారు.

# కాళీ బిందెలతో గ్రామస్తులు రాస్తారోకో

మేకార్తి దినపత్రిక నవంబర్ 14

కోటగిరి మండలం కొత్తపల్లిలో గ్రామస్తులు గురువారం కాళీ బిందెలతో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో నీటి సమస్య ఉందని సింగిల్ మోటర్ రిపేర్ చేయమని చాలాసార్లు పంచాయతీ కార్యదర్శికి చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు. గ్రామంలో మంచినీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో పుప్పల సాయిలు, సాయిబాబా, రమేష్,శరత్, పోచయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# అన్ని వేళ్లు నావైపే.. తప్పంతా నాదేనట!: మలైకా అరోరా

బాలీవుడ్ నటి మలైకా అరోరా ప్రేమలో ఓడిపోతూనే ఉంది. మలైకా.. 1998లో నటుడు అర్బాజ్ ఖాన్‌ను పెళ్లాడింది. వీరికి 2002లో కుమారుడు అర్హాన్ ఖాన్ జన్మించాడు. మొదట్లో బాగానే ఉన్న దంపతులు తర్వాత దూరంగా ఉండటం మొదలుపెట్టారు. 2017లో విడాకులు తీసుకున్నారు. అయితే పిల్లాడి బాధ్యతను మాత్రం ఇద్దరూ తీసుకున్నారు. అనంతరం మలైకా.. నటుడు అర్జున్ కపూర్‌తో ప్రేమలో పడింది.

**దంపతులుగా విడిపోయినా..**

ఏళ్ల తరబడి రిలేషన్‌లో ఉన్న వీరు పెళ్లి చేసుకోవడమే ఆలస్యం అని అంతా అనుకున్నారు. అంతలోనే ఈ ప్రేమప్రయాణానికి ఫుల్‌స్టాప్ చెప్తూ బ్రేకప్ చెప్పుకున్నారు. తాజాగా మలైకా కో పేరెంటింగ్ గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. మేమిద్దరం భార్యాభర్తలుగా విడిపోయినా పిల్లాడి కోసం తల్లిదండ్రులుగా నిలబడ్డాం. ఇప్పుడు వాడికి 22 ఏళ్లు. తల్లి దగ్గర ఏం మాట్లాడాలి? తండ్రి దగ్గర ఎలా ఉండాలి? అనేది బాగా తెలుసు.

**కోరుకున్నవన్నీ జరగవు**

కాబట్టి ఇప్పుడు పరిస్థితులు అంత జటిలంగా లేవు. ఎవరి హద్దుల్లో వాళ్లం ఉన్నాం. విడాకుల వల్ల నా కొడుకు ఎఫెక్ట్ అవకూడదనుకున్నాను. అందుకే ఇద్దరం బాధ్యతలు తీసుకున్నాం. కానీ విడాకులు ప్రకటించగానే చాలామంది ఇలా చేస్తావా? ఇలా ఉండకూడదు అంటూ నాకు నీతులు చెప్పారు. నేనేమంటానంటే కొన్నిసార్లు బంధాలనేవి జటిలంగా ఉంటాయి. నా వివాహబంధం కొనసాగాలనే కోరుకున్నాను. కానీ, అది జరగలేదు. దానికి నేనేం చేయగలను?

**అమ్మ కష్టాలు**

అలా అని నేను ప్రేమపై విశ్వాసాన్ని కోల్పోయానని కాదు. ఏదో ఘోర తప్పిదం చేశాననీ కాదు. అందరూ తప్పంతా నాదే అన్నట్లు నావైపే వేలు చూపించారు. సెల్ఫిష్‌గా ఆలోచించానన్నారు. మీకలా అనిపించుండొచ్చు. కానీ, నేను ఆనందంగా ఉండాలనుకున్నాను. అందుకే ఆ బంధం నుంచి బయటకు వచ్చేశాను. ఇప్పుడు సంతోషంగా ఉన్నాను. ఇకపోతే నేను మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగాను. అమ్మ రోజంతా పని చేస్తూ బిజీగా ఉండేది. మాకోసం అహర్నిశలు శ్రమించింది. తన దగ్గరున్న వస్తువులమ్మేసి మరీ స్కూల్ ఫీజు కట్టేది.

**డబ్బు విలువ బాగా తెలుసు**

అప్పుడు చెల్లిని నేనే చూసుకునేదాన్ని. కుటుంబం కోసం 17 ఏళ్లకే పని చేయడం మొదలుపెట్టాను. డబ్బు సంపాదించడమే నా లక్ష్యం. ఫ్రెండ్స్‌తో పార్టీలంటూ బయటకు వెళ్లేదాన్ని కాదు. ఇప్పటికీ డబ్బు విషయంలో నేనలాగే ఉంటాను. ప్రతి ఖర్చు పుస్తకంలో రాసుకుంటాను. మరీ ఖరీదైనవాటిని కొనుగోలు చేయడానికి ఇష్టపడను అని చెప్పుకొచ్చింది. కాగా 'చయ్య చయ్య' పాటతో ఫేమస్ అయిన మలైకా.. రాత్రైనా నాకు ఓకే (అతిథి), కెవ్వు కేక (గబ్బర్ సింగ్) పాటలతో టాలీవుడ్‌కు దగ్గరైంది.



# మీనాక్షి ఇంట్రెస్టింగ్ కామెంట్

## ఉదయం ముద్దు పెట్టుకున్నట్టు, రాత్రి అక్కడ ఉన్నట్టు అనిపించింది..

టాలీవుడ్‌లో స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న కథానాయికల్లో మీనాక్షీ చౌదరీ పేరు ముందు వరుసలో ఉంది. అతి తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ దక్షిణాది ఇండస్ట్రీలలో 'లక్కీ ఛార్మ్'గా మారిపోయింది. ఇండస్ట్రీలో అడుగుపెట్టి ఐదేళ్లే అయినా, మీనాక్షీ చౌదరీ పేరు ఇప్పుడు టాప్ హీరోయిన్‌ల సరసన వినిపిస్తోంది. మొదట అక్కినేని సుశాంత్‌తో చేసిన 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత రవితేజతో కలిసి 'ఖిలాడీ' లో నటించింది. ఈ రెండు సినిమాలు కమర్షియల్‌గా ఫలించకపోయినా, ఆమె నటనకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది.అయితే ఆ తర్వాత చేసిన సినిమాలు ఆమెను అగ్రనాయికల సరసన నిలబెట్టాయి.



# ఇంటిల్లిపాదీ చూసేలా.. సుందరకాండ

ఇంటిల్లిపాదీ కలిసి వినోదాన్ని ఆస్వాదించేలా రూపొందిన స్వచ్ఛమైన కుటుంబ కథా చిత్రమే మా 'సుందరకాండ' అన్నారు నారా రోహిత్. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘాని కథానాయికలు. సంతోశ్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేశ్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఈ నెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా చిత్రబృందం శనివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. కథానాయకుడు మాట్లాడుతూ "నాకూ, మా బృందానికి ఓ మంచి జ్ఞాపకం ఈ సినిమా. చాలా కొత్తగా ఉంటుంది. ట్రైలర్‌కీ, పాటలకీ మంచి స్పందన లభిస్తోంది. ఈ సినిమా మొదలైనప్పుడు ఎంత సంతోషంగా ఉన్నామో, ఇప్పుడూ అంతే సంతోషంగా ఉన్నాం. ఓ మంచి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం" అన్నారు. రొమాంటిక్ కామెడీ కథల్లో ఓ కొత్త కోణాన్ని ఆవిష్కరించే చిత్రమిదని, ఇందులో నారా రోహిత్‌ని తప్ప మరొకరిని ఊహించుకోలేం అన్నారు వీకే నరేశ్. ఈ కార్యక్రమంలో వాసుకితోపాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.


# అలా అడిగితే పొగరంటారు: అనుపమ పరమేశ్వరన్



'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్ ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు చెప్పారు. "ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు.

# లగ్జరీ ఇంటిని కొన్న కృతిసనన్..

ఆదిపురుష్ మూవీతో టాలీవుడ్‌లో అభిమానులను సంపాదించుకున్న బ్యూటీ కృతి సనన్. ప్రస్తుతం బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉంది. అంతేకాకుండా కోలీవుడ్ స్టార్ ధనుశ్‌తో కలిసి తేరే ఇష్క్ మే చిత్రంలో కనిపించనుంది. ఈ చిత్రం నవంబర్ 28న రిలీజ్ కానుంది. ఆ తర్వాత బాలీవుడ్ మూవీ కాక్‌టెయిల్-2లోనూ నటిస్తోంది. సినిమాలతో పాటు వ్యాపార రంగంలోనూ కృతి రాణిస్తోంది. 2023లో తన సొంత బ్యూటీ బ్రాండ్ హైఫన్ ప్రారంభించింది. స్కిన్ కేర్‌కు సంబంధించిన వ్యాపారంలో దూసుకెళ్తోంది. నటనతో పాటు 2022లోనే వ్యాయామ కార్యక్రమాలు, శిక్షణ, వెల్‌నెస్ కంటెంట్‌ను అందించే ఫిట్‌నెస్ బ్రాండ్ ది ట్రైబ్‌ను స్థాపించింది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మ ఓ ఖరీదైన ఇంటిని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ముంబయిలోని బాంద్రా వెస్ట్‌లోని పాలి హిల్ ప్రాంతంలో డ్యూప్లెక్స్ పెంట్‌హౌస్‌ను కొనేసింది బాలీవుడ్ భామ. ఈ లగ్జరీ ఫ్లాట్ కోసం రూ.84.16 కోట్లకు పైగా చెల్లించినట్లు సమాచారం.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com